GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 సంచిక : 242 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ సోమవారం 22-04-2024 పేజీలు : 3

## బ్రాండ్ పేరుతో...
# భార్కోడ్ మోసం





అనుమతి లేని మాల్ గోదాంలు



- వస్త్ర దుకాణాల మాయాజాలం
- సొంత బ్రాండ్ స్టిక్కర్ లు
- ప్రత్యేక సిబ్బంది, యంత్రాలు
- హార్డ్ డిస్క్ ల్లో రు కోట్ల స్కామ్ నిక్షిప్తం

**టీ మీడియా, ఏప్రిల్ 21, ప్రత్యేక ప్రతినిధి :**
రెండు తెలుగు రాష్ట్ర ల లో వస్త్ర వ్యాపారం కేవలం 10మంది వ్యక్తుల కనుసన్న ల్లో నడుస్తోంది. అనతి కాలం లో అత్యంత ఉన్నత ఆర్థిక స్థాయి కి వీరు ఎదుగు దల వేనుక భార్కోడ్ భారీ మోసం ఉన్నది. బ్రాండెడ్ పేరుతో ప్రత్యేక స్టిక్కర్లు తయారు చేసించి వాటి ని వ స్త్రలు లు పై అంటించ డానికి ప్రత్యేక యంత్రాలు, సిబ్బంది ని ఏర్పటు చేసి ప్రత్యేక భవనం లు కొందరు నిర్మాణం చేసారు. రు 500లు కూడా విలువ చెయ్యని దానిని రు 5వేలు వరకు విక్రయం చేస్తున్నారు. ఒకప్పుడు వస్త్రా దుకాణం లొ గుమస్తా గా పని చేసిన ఒక వ్యక్తి నేడు వేల కోట్లు కు అధిపతి అవడం తో పాటు రెండు తెలుగు రాష్ట్ర లలో భారీగా మాల్ లు నిర్వహించడం జరుగుతుంది ఒక మాఏంమ్మెల్యే, మరొక షాప్ గుమస్తా ఖమ్మం కేంద్రం గా అక్రమానికి తెరలేపి సొంత స్టిక్కర్ లు, బార్ కోడ్ కోసం అయిదు ఆంతస్తల భవనం నిర్మాణం చేసాడు. రెండు తెలుగు రాష్ట్ర ల లొ 50చోట్ల మాల్ ఉన్న ఈయన ఖమ్మం నుండి అన్ని చోట్ల కు సొంత బ్రాండ్ స్టిక్కర్ వస్త్రాలు సరఫరా చేస్తారు నగరం లొ ఇతని అనది కార గోదాం లు 10వరకు ఉన్నాయి. ఏ ఒక్క దానికి మున్సిపల్ అనుమతి లేదు. చట్టము వీరికి చుట్టము. కార్మిక నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, చివరి కి ప్రభుత్వం కు చెల్లించే పన్ను విషయం లోను వీరు ఎక్కడ నిబంధన లు పాటించరు. కనీసం వీరి వ్యాపార సంస్థ లకు ట్రేడ్ లైసెన్సు లు అనుమానం గా ఉన్నాయి. వీరి అక్రమ వ్యాపారం కు అండ గా ఆదికారం ఉంది.

### దేశ వ్యాప్తంగా లింకులు

దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఈ మాల్ యాజమాను%శ్రీబ%వస్త్రాలను కొనుగోలు చేస్తుంటారు. ధర్మవరం, కంచి, సూరత్, బెంగుళూరు, హైద్రాబాద్, తెలంగాణ, ఆంధ్ర వంటి ప్రదేశాల నుంచే కాకుండా వస్త్ర తయారి కేంద్రాల నుంచి భారీగా వస్త్రాలను కొనుగోలు చేసి తమ అక్రమ కేంద్రం లకు తరలిస్తుంటారు. ఆయా ప్రాంతాల్లో అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని గుట్టు చప్పుడు కాకుండా గోదాములకు తరలిస్తుంటారు. వందలాది మంది సిబ్బందిని ఎం పిక చేసుకొని వారికి కనీసం వేతనాలు కూడా సక్రమంగా చెల్లించకుండా శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా రాత్రింబవళ్లు పనిచేయిస్తూ అడ్డదారికి అజ్యం పోస్తున్నారు.

### బార్కోడ్ మాయ..

ఇష్టానుసారంగా బార్కోడ్తో బిల్లులుమాల్ పేరుతో షాపులను ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా ధరలు పెంచుతూ కష్టమర్ల జేబులకు కన్నం వేస్తున్నారు. ఖమ్మంలో పురుడుపోసుకున్న ఓ మాల్ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రాంచీలను ఏర్పాటు చేసుకున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గోదాములో వందలాది మంది సిబ్బందితో డికోడ్ చేయిస్తూ వస్త్రాల నాణ్యత దేవుడెరుగు... గుట్టు చప్పుడుగా కంప్యూటర్లను ఏర్పాటుచేసుకొని సుమారు 500 విలువ కల్గిన ఒక చీర ధరను ఒకటికి ఐదు రెట్లు ధర పెంచి బార్ కోడ్ బిల్లులను తయారు చేస్తున్నారు. వాస్తవంగా కంపెనీ తయారు చేసిన బిల్లులు కష్టమర్లకు అందివ్వాలి. కాని షాపింగ్ మాల్ లోగో చూపుతూ పాత బిల్లులను తొలగించి వాటి స్థానంలో బార్కోడ్ బిల్లులు సృష్టించి పెద్ద ఎత్తున కష్టమర్లజేబులు ఖాళీ చేస్తున్నారు.

### ఖమ్మం లో

బైపాస్,కన్నాబజార్, వైరారోడ్ ఒక వెలుగు వెలుగుతున్నా కొన్ని మాల్ %శ్రీబ%తన వ్యాపార సామ్రాజ్యాన్ని మూడో కంటికి తెలియకుండా అక్రమం సాగిస్తున్నారు. మామిళ్ల గూడెం లో ని ఓ బహుళ అంతస్థును నిర్మించి అక్కడ నుంచి ఒక వ్యక్తి అక్రమవ్యవహారం కొనసాగిస్తురు . సొంత మాల్ తో పాటు ఇతర అక్రమార్కులు కు ఇతను సరుకు సరఫరా చేస్తున్నట్లు గా తెలిసింది.సంవత్సరానికి వేల కోట్ల వ్యాపారం నిర్వహిస్తూ కనీసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయం కూడా చెల్లించకుండా ఎగనామం పెడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

### జీఎస్టీ కూడా కష్టమర్ల నుంచే వసూళ్లు

కష్టమర్లు సుమారు 5వేల రూపాయలు విలువ చేసే వస్త్రాలు కొనుగోలు చేస్తే వాటికి అదనంగా 12 నుంచి 18 వరకు జివిస్టీ వేసి అక్రమంగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు వారి చూపిన బిల్లులోనే స్పష్టమవుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలకు షాపింగ్ మాల్ నిర్వహకులు జివిస్టీ చెల్లించాల్సి ఉండగా అవి కూడా ప్రతి కొనుగోలుపై బిల్లులు ఎడాపెడా వేస్తూ రూపాయి ఖర్చు కాకుండా కష్టమర్ల నుంచే జివిస్టీ బిల్లులు వసూళ్లకు తెరదీస్తున్నారు. ఈ వ్యవహారంపై జివిస్టీ అధికారులను వివరణ కోరినప్పుడు ఇది ముమ్మాటికి సరైంది కాదని కష్టమర్ల నుంచి ఇష్టాను సారంగా జివిస్టీ మోపి వసూళ్లు చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొంటున్నారు. అటువంటిది గత దశాబ్ద కాలంగా ఖమ్మంలో కొన్నిషాపింగ్ మాల్ నిర్వహకులు వారికి తోచిన రీతిలో వసూళ్లు చేస్తున్నప్పటికి జీఎస్టీకి మాత్రము డబ్బులు చెల్లించకుండా బ్లాక్ మనీ రూపంలో డబ్బును పక్కదారి పట్టిస్తున్నారు.

### ప్రైవేట్ బ్యాంక్ ఖాతాలు

కొందరు వస్త్ర వ్యాపారులు జాతీయ బ్యాంకుల్లో లావాదేవిలు చేయాల్సి వస్తే పెద్ద మొత్తంలో డబ్బులకు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. వీటి నుంచి తప్పించు కునేందుకు స్థానికంగా ఉన్న కొన్ని కో-ఆపరేటివ్ ప్రైవేట్ బ్యాంకుల్లో వసూళ్లు చేసిన నిధులు జమ చేస్తున్నట్లు పైకి ప్రచారం చేసుకుంటున్నారు. కానీ లెక్కకందని కంప్యూటర్లో పొందుపర్చలేని వందల కోట్ల డబ్బు బ్లాక్ మనీగా చెలామణి అవుతున్నట్లు సంబంధిత కొందరు వ్యాపారులేతే విస్తుపోతున్నారు. ప్రతి రూపాయికి లెక్క చూపాల్సి ఉంటుంది. పైకి మాత్రం కంప్యూటర్ బిల్లులు ఇస్తున్నారు. కానీ అవి జివిస్టీతో అనుసంధానం కాకుండా మరుసటి రోజు కనీసం ఆ లెక్క కూడా దొరకకుండా ఆన్లైన్లో బిల్లులు చెల్లించకుండా కేవలం కొన్ని కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా అప్పటికే ముద్రించి ఉన్న బిల్లుల్లో కొనుగోలు దారుని పైకాన్ని ముద్రించి ఎంచక్కాగా చేతిలో పెడుతున్నారు. రోజువారి వ్యాపార లావాదేవిలు ఎంత జరగాయి అంత మొత్తాన్ని తిరిగి ఏ రోజుకు ఆ రోజు బ్యాంకుల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు ఆ విధంగా చేయకుండా కొంత డబ్బును తప్పించి తమ వ్యాపారం తక్కువగా భేరం కొనసాగుతుందని తప్పుడు లెక్కలు చూపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన సొమ్ము చెల్లించకుండా బ్లాక్ మనీ రూపంలో పోగేసుకుంటున్నట్లు వ్యాపారులే చర్చించు కొంటున్నారు.

### నిత్యం ట్రాఫిక్ సమస్య

ఖమ్మంలోని వైరా రోడ్, కస్పాబజార్ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. పోలీసులకు కత్తిమీద సాములా ఈ ప్రాంతం ఉంది. అత్యవసరంగా ప్రజలు రాకపోకలు సాగించాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిత్యం వాహనదారులకు ఈ ప్రాంతంలో ఉన్న ఓ షాపింగ్మాల్కు వచ్చే కష్టమర్లకు ఏదో ఒక సందర్భంలో గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఆటోలు ఇతర వాహనాలు కష్టమర్లను డికొంటూగాయాలుపాలవుతున్నారు. చిన్న పిల్లలు రోడ్డు దాటాలంటే కత్తిమీద సాములా మారింది. పోలీసులు ప్రజలకోసం డ్యూటీ చేయాల్సి ఉండగా కొందరు షాపింగ్మాల్ వద్ద నిరంతరం డ్యూటీ చేయాల్సి వస్తుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వా లెట్ పార్కింగ్ అంటూ కష్టమర్లు వాహనాలు రోడ్లపైనే నిలుపుతున్నారు. కొన్నిషాపింగ్మోల్లో సెల్లార్ ఉన్నప్పటికి అవి అప్పటికే వాహనాలతో నిండిపై ఉంటున్నాయి. మరి కొన్ని స్టాక్ గోదాం లాగ మార్చారు.రోడ్డుపైనే వాహనాలు నిలుపుకోవాల్సి వచ్చిన సందర్భంలో అనేక గొడవలకు దారితీస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా షాపింగ్ మాల్సు నిర్మించి వివాదాలను కష్టమర్లకు వదిలేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు కస్పాబజార్ వ్యవహారంపై చర్యలు చేపట్టి ప్రజల రవాణా వ్యవస్థను మెరుగపర్చాల్సిన అవసరం ఏర్పడింది. షాపింగ్మల్ల నిర్వహకులు చేసే నిలువు దోపిడిని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అడ్డగోలిగా బార్కోడ్ బిల్లులు తయారు చేస్తున్న గోదాములపై దాడులు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తే అసలు గుట్టు వెలుగులోకి రానుంది. షాపింగ్మల్ నిర్వహకులు చేస్తున్న ఈ వసూళ్ల దందా వ్యవహారంపై టెక్స్టైల్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కష్టమర్లు వేడుకొంటున్నారు.




## 25న తెలంగాణకు అమిత్ షా

**టి మీడియా, ఏప్రిల్, 21,హైదరాబాద్:**



ఈ నెల 25వ తేదీన తెలంగాణకు అమిత్ షా వస్తున్నారని ప్రకటించారు కిషన్ రెడ్డి. యూసుఫ్ గూడ కృష్ణానగర్ లో జైన్ మందిర్ ను సందర్శించిన కిషన్ రెడ్డి. .అనంతరం మాట్లాడుతూ ఒక పార్లమెంట్ సెగ్మెంట్ లో సభ ఏర్పాటు చేస్తామని జాతీయ నేతల సభలు ఉంటాయి. ప్రచారంలో పాల్గొంటారని వెల్లడించారు. మోడీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటారు..సభల కంటే ఓటర్లను రీచ్ అయ్యేలా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు.

## స్వల్ప అస్వస్థతకు గురైన రాహుల్ గాంధీ

**టీ మీడియా, ఏప్రిల్ 21,రాంచీ :**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురైనట్లు ఆపార్టీ ప్రతినిధి జైరాం రమేష్ ఆదివారం పేర్కొన్నారు. రాహుల్ అనారోగ్యానికి గురయ్యారని, దీంతో నేడు రాంచీలో ఇండియా కూటమి నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పాల్గొనలేరని అన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని జైరాం రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. నేడు రాంచీలో నిర్వహించే ఇండియా కూటమి ర్యాలీలో భగవంత్ మాన్, లాలూ యాదవ్ సహా పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరుకానున్నారు.రాహుల్ గాంధీ నేడు మధ్యప్రదేశ్లోని సాత్నా, జార్ఖండ్లోని రాంచీలలోని భారీ బహిరంగ సభలో ప్రసంగించాల్సి వుంది.

# ఐదుగురు ఔట్
## అభ్యర్థులకు బీఫాంలు అందజేసిన చంద్రబాబు

**టీ మీడియా, ఏప్రిల్ 21,అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ టీడీపీలో అసలు ఏం జరుగుతోంది..? ఇప్పటికే పొత్తులో భాగంగా 144 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్సభ సెగ్మెంట్లకు అభ్యర్థులను ప్రకటించింది టీడీపీ. అయితే కొన్ని నియోజకవర్గాల్లో ముందుగా ప్రకటించిన అభ్యర్థులను కాదని.. కొత్తగా మరొకరికి భీఫాంలు ఇస్తోంది. ప్రస్తుతం ఐదు స్థానాలకు అభ్యర్థులను మార్చినా..ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుండటం పార్టీ వర్గాలకు ఆందోళన కలిగిస్తోంది.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం టీడీపీ అభ్యర్థులకు బీఫాంలు అందజేశారు. తొలుత లోక్సభ అభ్యర్థులకు భీఫాంలు అందజేశారు. తర్వాత అసెంబ్లీ అభ్యర్థులకు బీఫాంలు అందజేశారు. అనంతరం వారిచే చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలోనే.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది.. ఐదు స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల మార్చిన చంద్రబాబు.. ఆ ఐదుగురికి బీఫాంలు అందజేశారు.పాడేరు నుంచి గిడ్డి ఈశ్వరికి అవకాశం కల్పించారు. వాస్తవానికి ఇక్కడ రమేష్నాయుడి పేరును తొలుత ప్రకటించారు. కానీ చివరకు గిడ్డి ఈశ్వరికి బీ-ఫామ్ దక్కింది.అటు ఉండి టికెట్ రఘురామకృష్ణరాజుకు కేటాయించారు. మొదట సిట్టింగ్ రామరాజు పేరును ప్రకటించినా, మారిన రాజకీయ పరిస్థితుల్లో రఘురామకృష్ణరాజుకే ఉండి టికెట్ దక్కింది.మడకశిర టికెట్ ఎమ్మెస్ రాజుకు కేటాయించారు. వాస్తవానికి ఈ టికెట్ను ముందు- మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్కుమార్కు ఇచ్చారు. ఇప్పుడు సునీల్కుమార్ స్థానంలో ఎమ్మెస్ రాజుకు బీ-ఫామ్ ఇచ్చారు.మాడుగుల టికెట్ బండారు సత్యనారాయణమూర్తికి కేటాయించారు. పైలా ప్రసాద్ పేరును టీడీపీ తొలుత ప్రకటించినా, మారిన రాజకీయ సమీకరణాల ప్రకారం, మాడుగుల టికెట్ బండారు సత్యనారాయణమూర్తిని వరించింది.వెంకటగిరి టికెట్ కురుగొండ్ల రామకృష్ణను మార్చి, ఆయన కూతురు కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియకు కేటాయించారు.

### అనపర్తి టికెట్పై వీడిన చిక్కుముడి

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి టికెట్?పై చిక్కుముడి వీడింది. నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బీజేపీ నుంచి పోటీ చేయించేందుకు ఒప్పించారు టీడీపీ, బీజేపీ నేతలు. అంతకుముందు టీడీపీ నుంచే పోటీ చేస్తానని పట్టబట్టారు నల్లమిల్లి. చంద్రబాబు, బుచ్చయ్యచౌదరి, బీజేపీ నేతలతో చర్చల తర్వాత.. బీజేపీ నుంచి పోటీకి నల్లమిల్లి అంగీకరించారు. చంద్రబాబు మాటే శిరోధార్యమంటూ.. త్వరలో బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. రామవరంలో బీజేపీ నాయకులతో సమావేశమైన నల్లమిల్లి.. తనకు అండగా ఉండాలని కోరారు.అయితే, మారిన పరిస్థితులతోనే.. అభ్యర్థులను మార్పు చేసినట్లు పేర్కొంటున్నారు.

## శ్మశానవాటిక గోడకూలి నలుగురు మృతి

**టి మీడియా, ఏప్రిల్, 21,గురుగ్రామ్:**



హర్యానా రాష్ట్రంలో విషాద ఘటన చోటు చేసుకుంది . శ్మశానవాటిక గోడ కూలి నలుగురు వ ు ృ తి చెందారు. గురుగ్రామ్లోని అర్జున్ నగర్లో నివాసముంటున్న ఓ కుటుంబంపై ఆదివారం తెల్లవారుజామున శ్మశాన వాటిక గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో పాటు మరో నలుగురు శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిని కాపాడేం దుకు ప్రయత్నించేలోగా తీవ్రంగా గాయపడ్డ 11 ఏండ్ల తాన్యా, దేవి దయాళ్(70), మనోజ్గాబా (54), కృష్ణకుమార్ (52) లు మృతిచెందారు. దీపాప్రదాన్ అనే మరో వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసు అధికారులు తెలిపారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఢీకొన్న రెండు నేవీ హెలికాప్టర్లు

- ఒకరు మృతి, ఎనిమిది మంది గల్లంతు

**టి మీడియా, ఏప్రిల్, 21,టోక్యో :**



జపాన్కు చెందిన రెండు నేవీ హెలికాప్టర్లు ఢీకొన్నట్లు ఆదివారం రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా, ఏడుగురు గల్లంతైనట్లు వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ప్రకటించింది. వివరాల ప్రకారం.. శిక్షణలో భాగంగా సముద్రంపై గస్తీ చేపట్టే రక్షణ శాఖ (ఎంఎస్డిఎఫ్)కి చెందిన రెండు ఎస్హెచ్ -60కెలు నలుగురు చొప్పున సిబ్బందితో బయలుదేరాయి. టోక్యోకు దక్షిణంగా 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న తోరిషిమా ద్వీపం సమీపంలో శనివారం అర్ధరాత్రి సిగల్స్ను కోల్పోయినట్లు రక్షణ మంత్రి మినోర్ కిహారా తెలిపారు. ప్రమాదానికి గల కారణం తెలియలేదని, సముద్రంలో కూలిపోయే ముందు రెండు విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఉండవచ్చని అన్నారు. సముద్రం నుండి రెండు హెలికాప్టర్ల శకలాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గల్లంతైన వారికోసం ఎంఎస్డిఎఫ్కి చెందిన ఎనిమిది యుద్ధనౌకలు, ఐదు విమానాలు మోహరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని అన్నారు.

# రైతు బిడ్డను ఆశీర్వదించండి..

- ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింత వేగంగా పని చేస్తా
- వాకర్స్ ను కలిసిన ఎంపీ అభ్యర్థి నామ



**టి మీడియా, ఏప్రిల్, 21,ఖమ్మం**

ఆదివారం ఉదయం ఖమ్మంలో ని లకారం ట్యా%శీ%క్ బండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా నామ వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి, తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపి%శీ%చాలని వారిని కోరారు .వివిధ ప్రాంతాల నుంచి వాకింగ్ కు వచ్చిన ప్రతి ఒక్కరిని కలిసి ఎన్నికల్లో తనకు సహకరించా ల్సిందిగా కోరారు.మీ అందరి ఆశీర్వాదం వల్లనే గతంలో మంచి మెజారిటీ తో గెలిచి, పార్లమెంట్ కు వెళ్లి జిల్లా ప్రజా గొంతుకై, సమస్యలపై గళం వినిపించడం జరిగిందని ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. తన గెలుపు ద్వారా కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు. తనను గెలిపించడం అంటే తెలంగాణా అభివృద్ధి ని బలపర్చడమేనని అన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు , హక్కులు కాపాడబడతాయని తెలిపారు. మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేవలం నాలుగు నెలల కాలంలో ఏమీ చేయలేక అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ కు ఓటేసి పొరపాటు చేశామని అన్ని వర్గాల ప్రజలు చెబుతూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా రని చెప్పారు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ సారి ఆ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయమని, తనకే ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్రం పై పోరాడి, అధికారులతో మాట్లాడి, లేఖలు రాసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశానని , జాతీయ రహదారుల వెనుక తన కృషి ఎంతో ఉందన్నారు.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. నిబద్దతో పార్లమెంట్ కు అత్యధిక శాతం హాజరు శాతం తో పాటు అత్యధిక ప్రశ్నలు అడిగి రికార్డ్ సృష్టించడం జరిగిందని తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా జిల్లా ప్రతిష్టను ఇనుమడింప జేశానని నామ తెలిపారు.మీరు ఓటు వేయడమే కాకుండా చుట్టూ పక్కల వారికి చెప్పి, బంధువులకు తెలియజేసి, ఓట్లు వేయించి, అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని,ఇందుకు సాక్ష్యం లకారం ట్యా%శీ% క్ బండ్ అన్నారు .లకారం చెరువు గతం లో ఎలా ఉంది ఇప్పుడెలా ఉందో తెలుస్తుందన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయత తో పలకరించి, మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ట్యా%శీ% క్ బండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కు వెళ్లి, నివాలర్పించి, ఆశీస్సులు తీసుకున్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింత వేగంతో పని చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, జస్వంత్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఖాద ర్ బాబు, కోశాధికారి గడిపూడి జనార్దన్ రావు, గుత్తా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జైపాల్ , మోరంపూడి ప్రసాద్, గోడ్డేటి మాధవరావు, తాళ్లూరి హరీష్ , చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.



## మణిపూర్‌లోని 11 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్

**టి మీడియా, ఏప్రిల్, 21,హైదరాబాద్:**

కాల్పులు, బెదిరింపులు, ఈవీఎంల ధ్వంసం వంటి ఘటనలను పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం.. మణిపూర్‌లోని 11 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో ఏప్రిల్ 22న (సోమవారం) రీపోలింగ్ నిర్వహించనున్నట్టు మణిపూర్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) శనివారం ప్రకటించారు. తొలి దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ 19న ఈ స్టేషన్లలో జరిగిన ఎన్నికలు శూన్యమని, లెక్కలోకి తీసుకోలేదని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈ రీపోలింగ్ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది.ఖురాయ్ నియోజకవర్గంలోని మొయిరంగ్‌కంపు సాజేబ్, తొంగమ్ లైకై, ఇంఫాల్ తూర్పు జిల్లాలోని క్షేత్రీగావ్‌లో నాలుగు, థోంగ్జులో ఒకటి, ఉరిపోక్‌లో మూడు, ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని కొంతౌజామ్‌లో ఒక పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్ జరగనుందని సీఈవో వెల్లడించారు. కాగా లోక్‌సభ తొలి దశలో భాగంగా శుక్రవారం మణిపూర్‌లోని ఇన్నర్ మణిపూర్, ఔటర్ మణిపూర్ స్థానాల్లో 72 శాతం పోలింగ్ నమోదయింది. అయితే కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. మొత్తం 47 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇన్నర్ మణిపూర్‌లో 36 చోట్ల, ఔటర్ మణిపూర్‌లో 11 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ చేయాలని ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసింది.

## క్రీడా ప్రాంగణం ప్రభుత్వ అధీనంలోనే ఉంది

- అనుమతి లేని వెంచర్లు ప్లాట్లు కోనొద్దని చెప్పా
- టీ మీడియా కథనం పై వెంకటాపురం కార్యదర్శి

**టీ మీడియా, ఏప్రిల్ 21, ముదిగొండ :**

జిల్లాలోని ముదిగొండ మండలం వెంకటపురం క్రీడా ప్రాంగణం రియల్ వెంచర్ గా మారిన విషయం గురించి టీ మీడియా లో ఆదివారం వచ్చిన కథనం పై అక్కడి పంచాయతీ కార్యదర్శి నాయిని వెంక టేశ్వర్లు వివరణ ఇచ్చారు. క్రీడా ప్రాంగణం లీజు ఇంకా ముగియ లేదు అని, స్థలం పంచాయతీ అదీనం లో ఉంది అన్నారు. అక్కడ ఎటువంటి నిర్మాణం లు జరుగ లేదు అన్నారు. లీజు ముగిసిన తరువాత ఈ స్థలం లో ప్లాట్లు కొనుక్కో వచ్చా అని కొంతమంది గతం లో తనని అడిగారని, అనుమతి లేని వెంచర్ ల లో ప్లాట్లు కొనుగోలు చెయ్య వద్దు అని చేప్పటం జరిగింది అన్నారు. అనుమతి లేని వెంచర్ ల విషయం లో ఉన్నతాధి కారులు ఆదేశాలు మేరకు ఎం డి ఓ గారి పర్య వేక్ష ణ లో చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రభుత్వ స్థలం లీజు ధి అయినా, పంచాయతీ ధి అయినా అంగుళం కూడా అక్రమానికి అవకాశం లేదు అన్నారు. అనుమతి ఉన్న వెంచర్ ల వివరాలు వెంకట పురం పంచాయతీ కార్యలయం లో తెలు సు కోవచ్చు అన్నారు.



## బీరప్ప పండుగలకు హాజరైన చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**

మూసాపేట్ మండలం మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామ ప్రజల ఆహ్వాన మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెలు చిన్నారెడ్డి బీరప్ప పండుగలకు హాజరైనారు గుడి కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డికి గుడి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షులు గంజాయి రమేష్, మహేష్, పి మోహన్ రెడ్డి, పి యాదయ్య, అడేపు యాదయ్య, పూల వీరయ్య, శ్రీనివాసులు, కురువ కృష్ణయ్య, సాయిలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**

పర్వతాపురం దామోదర్ రెడ్డి చిత్రపటానికి కండువా వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం ఖిల్లా గణపురం మండలం పర్వతాపూర్ గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి చనిపోయిన విషయం తెలిన వెంబడే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అక్కడికి చేరుకొని వారి కుటుంబానికి అండగా ఉంటానని పరామర్శించినారు. వారి చిత్రపటానికి కండువా వేసి నివాళు లర్పించారు. వారితో పాటు జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, గోవర్ధన్ రెడ్డి, సునీల్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ ఎం.పి రావుల


**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**

నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పలు వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.నిరంజన్ రెడ్డి వరుసగా వనపర్తి, పెబ్బేరు, ఘనపురం మండలాల యందు పాల్గొన్నారు. రావుల చంద్రశేఖరరెడ్డి పర్వతాపూర్ నందు శ్రీ శ్రీ శ్రీ కోటమైసమ్మ నూతన దేవాలయంను సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు.



## పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**

వనపర్తి నియోజకవర్గంలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పలు వివాహాలకు, గృహప్రవేశం, పుట్టు చీర ఫంక్షన్లకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య , వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్స్ లక్ష్మీ రవి యాదవ్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వెల్టూర్ ప్రస్తుత మాజీ సర్పంచ్ శ్రీవాస్ రెడ్డి, చిట్యాల రఘుపతిరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

**టీ మీడియా, ఏప్రిల్ 21,హైదరాబాద్:**




తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు ఈ నెల 24న విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ ఏడాది పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఒకేసారి వెల్లడించనుంది.ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు దాదాపు 10 లక్షల మంది హాజరయ్యారు. మార్చి 10 నుంచి ఈ నెల 10 వరకు మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించనున్నారు. మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ నెల మొదటి వారంలో ఓఎంఆర్ షీట్ల డీ కోడింగ్ చేశారు. మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత అన్ని విధాలా పరిశీలన చేశారు. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో ఫలితాలను విడుదల చేయనున్నారు.

## బాలుడిని చంపి ఉరేసుకున్న రౌడీ షీటర్

**టీ మీడియా, ఏప్రిల్ 21,సంగారెడ్డి:**



జిల్లా అందోల్ మండలం జోగిపేటలో దారుణం జరిగింది. ఓ బాలుడిని చంపిన రౌడీషీటర్ సెల్‌టవర్‌పైనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. జోగిపేట పట్టణంలో ఓ దుకాణంలో నాగరాజు కేబుల్ వైర్లు చోరీ చేశాడు. దొంగతనం విషయం చెప్పాడని శేఖర్ (13) అనే బాలుడిపై కక్ష పెంచుకున్నాడు. శనివారం రాత్రి మాట్లాడాలని చెప్పి బాలుడిని తీసుకెళ్లి చంపేశాడు. మృతదేహం కనిపించకుండా బావిలో పడేశారు. డబ్బులు అడిగితే ఇవ్వలేదని నిన్న రాత్రి ఓ వ్యాపారిపై కత్తితో దాడి చేశాడు. దీంతో రౌడీషీటర్ నాగరాజును అరెస్టు చేసేందుకు ఆదివారం ఉదయం పోలీసులు గ్రామానికి వెళ్లగా.. భయపడి సెల్‌టవర్ ఎక్కాడు. చోరీ విషయంలో తన పేరు చెప్పినందుకు బాలుడిని చంపేసి బావిలో పడేసినట్టు తెలిపాడు. పోలీసులు బావిలో నుంచి బాలుడి మృత దేహాన్ని బయటకు తీశారు. బాలుడి బంధువులు పెద్ద ఎత్తున సెల్‌టవర్ వద్దకు చేరుకోవడంతో దాడి చేస్తారేమోనని భయపడి సెల్ టవర్ వైర్లతో అక్కడే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుపై గతంలో చాలా కేసులు ఉన్నాయి. వ్యాపారులు, దుకాణదారులపై దాడులకు పాల్పడుతూ డబ్బులు తీసుకునేవాడని స్థానికులు చెబుతున్నారు.

## బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మున్సిపాలిటీలో పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అభినందనలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాళ్ళతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ పట్టణ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ఎక్స్పెండ్యూచర్ అబ్జర్వర్ పూజలు

**టీ మీడియా, ఏప్రిల్ 21, మహానంది:**



పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని కడప జిల్లా ఎలక్షన్ ఎక్స్పెండ్యూచర్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ మీనా ఆదివారం దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈవో వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది సతీష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన రాంభూపాల్ దొర

**టీ,మీడియా,ఏప్రిల్ 21, ఆత్మకూర్ :**



శంషాబాద్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో ఆత్మకూరు మండలం రేచింతల గ్రామం పిఏసిఎస్ చైర్మన్,లక్ష్మీకాంత్ రెడ్డి,గారి కుమార్తె నిహారిక,సంతోష్ గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అమ్మాపూర్ శ్రీ రాంభూపాల్ దొరవారు కార్యక్రమంలో నాయకులు, ఎండి,రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శీను, తులసిరాజ్ యాదవ్, గద్దం శీను, మొగిలి గంగాధర్ గౌడ్, అజ్మతుల్లా, షంషేర్,దస్తగిరి సాయి రాఘవ, రఘు గౌడ్, రేచింతల, ఆత్మకూరు,గ్రామస్తులు వివిధ పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు వివాహ వేడుకకు హాజరయ్యారు

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి

**టి మీడియా, ఏప్రిల్, 21,బీజాపూర్:**



ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఇటీవల కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 29 మంది మరణించగా, తాజాగా బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒకరు చనిపోయారు. ఆదివారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని కేస్కుతుల్ అడవుల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. దీంతో ఓ మావోయిస్టు మరణించాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని చెప్పారు.

## పెండింగ్‌లో గోమాస శ్రీనివాస్ బీఫాం

- అభ్యర్థి అన్వేషణలో కాషాయ దళం..!

**టీ మీడియా, ఏప్రిల్ 21,పెద్దపల్లి బ్యూరో :**



లోక్‌సభ స్థానానికి ముందుగానే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. ఇటీవల కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వచ్చిన గోమాస శ్రీనివాస్‌ను రెండవ జాబితాలోనే పేరు ప్రకటించింది కషాయ దళం. అయితే అధిష్టానానికి తగ్గట్లుగా ప్రచార స్పీడ్‌ను పెంచలేకపోయారట. ఈ క్రమంలో బీజేపీలో వ్యతిరేకవర్గం అతనిని తప్పించాలని పట్టుబడుతోంది. ఇప్పటికే రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయంతో గోమాస శ్రీనివాస్ కంగుతిన్నారు. బీఫాం ఇవ్వకుండా పెండింగ్ లో పెట్టింది. దీంతో టికెట్ మార్చే యోచనలో అధిష్టానం ఉందన్న ప్రచారం జోరందుకుంది.పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో ఈసారి ఎలాగైనా విజయం సాధించాలన్న పట్టుదలతో ఉంది భారతీయ జనతా పార్టీ. అందుకే బలమైనా నేతల కోసం అన్వేషణ మొదలు పెట్టింది. అందులో భాగంగానే ఇతర పార్టీలకు చెందిన నేతలను తమ పార్టీలో చేర్చుకోవడానికి ప్రయత్నం చేసింది. ముందుగా బీఅర్ఎస్, తరువాత కాంగ్రెస్ నేతలపై దృష్టి పెట్టింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గోమాస శ్రీనివాస్‌కు కాషాయ కండువా కప్పి పార్టీలోకి తీసుకుంది. పార్టీలో చేరన వెంటనే గోమాస శ్రీనివాస్ పేరును పెద్దపల్లి అభ్యర్థిగా ప్రకటించింది. అప్పటి వరకు కాంగ్రెస్, బీఅర్ఎస్ అభ్యర్థుల పేర్లు ఖరారు కాలేదు. గోమాస శ్రీనివాస్ కి ప్రచారం చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ అధిష్టానం అంచనాలకి అనుగుణంగా ప్రచారం చేయలేకపోయారట. అంతే కాకుండా బీజేపీ క్యాడర్‌ను కలుపుకోలేకపోయారన్న టాక్ వినిపించింది.దీంతో ఓ వర్గం గోమాస శ్రీనివాస్ అభ్యర్థిత్వాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. అధిష్టానం సర్వేలో కూడా ప్రచారంలో వెనకంజలో ఉన్నారని అంచనా వేసింది. దీంతో అందరికి బీఫాంలు అందించిన హైకమాండ్, గోమాస శ్రీనివాస్‌కు మాత్రం బీఫాం ఇవ్వలేదు. ఇదిలావుంటే, సిట్టింగ్ ఎంపీ ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వెంకటేష్ నేత కూడా టికెట్ ఇస్తే కాషాయ కండువా కప్పుకోవడానికి రెఢీగా ఉన్నారట. ఇప్పటికే మరి కొంతమంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. గోమాస శ్రీనివాస్, వెంకటేష్ నేత ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు. ఒకవేళ గోమాస శ్రీనివాస్ ను మార్చితే జరిగే పరిణామలపై దృష్టి పెట్టింది కషాయ దళం.ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్న బీజేపీ సీనియర్ నేత సునీల్ బన్సాల్ ఈ టికెట్‌పై సంప్రదింపులు జరుపుతున్నారట. ఇక్కడ రెండు ప్రత్యర్థి పార్టీలు మాల సామాజిక సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చిన నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలకు టికెట్ ఇస్తే ఎలా ఉంటుందనే చర్చ కూడా నడుస్తోందట. గోమాస శ్రీనివాస్‌కు బీపాం ఇవ్వాలా, లేదా అనే అంశంపై ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.

## మాజీ ఐఎఎస్ అధికారి అరెస్ట్

**టీ మీడియా, ఏప్రిల్ 21,రాయ్‌పూర్ :**



రూ. 200 కోట్ల లిక్కర్‌స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఛత్తీస్‌గఢ్‌కి చెందిన మాజీ ఐఎఎస్‌అధికారిని అరెస్ట్ చేసింది. మాజీ ఐఎఎస్ అధికారి అనిల్ తుతేజా, ఆయన కుమారుడు యష్ తుతేజాలను ఇడి అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం సంబంధిత వర్గాలు తెలిపాయి.ఫెడరల్ ఏజెన్సీ 2003 బ్యాచ్ అధికారిని శనివారం రారుపూర్‌లోని ఆర్థిక నేరాల విభాగం (ఇడబ్ల్యుఎస్) అవినీతి నిరోధక బ్యూరో కార్యాలయం (ఎసిబి) నుండి అదుపులోకి తీసుకుంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎమ్ఎల్ఎ) నిబంధనల ప్రకారం ఐఎఎస్ అధికారిని అదుపులోకి తీసుకున్నారని.. అతనిని రిమాండ్ కోరుతూ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. ఆ అధికారి గతేడాది సర్వీసు నుంచి రిటైరయ్యారు. ఆయన చివరగా చత్తీస్‌గఢ్ పరిశ్రమ మరియు వాణిజ్య శాఖలో జాయింట్ సెక్రటరీగా నియమించబడ్డారు.ఆదాయ పన్ను శాఖ ఫిర్యాదు ఆధారంగా గతంలో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసులో ఇడి కొత్త మనీలాండరింగ్ కేసును దాఖలు చేసింది. ఈ కేసులో నేరపూరిత ఆదాయం రూ.2,161 కోట్లుగా ఇడి అంచనా వేసింది.ఛత్తీస్‌గఢ్‌లో విక్రయించిన ప్రతి మద్యం బాటిల్ నుండి "చట్టవిరుద్ధంగా " నగదు వసూలు చేశారని, రారు పూర్ మేయర్ ఎజాబ్ దేభర్ అన్నయ్య అన్వర్ ధేబర్ నేతృత్వంలో లిక్కర్ సిండికేట్ ద్వారా రూ. 2,000 కోట్ల అవినీతి, మనీలాండరింగ్ జరిగిందని ఇడి ఆరోపించింది.

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం


**టీ మీడియా, ఏప్రిల్ 21, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ నగర్ లో శివర్ల నాగులు,భార్య సాయమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు.సాయమ్మ గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుంది.వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగోలేక వైద్యం చేపించుకోవడానికి డబ్బులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాయమ్మను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం చెక్ రూపంలో అందించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఇంక ఎవరైన దాతలు ఉంటే ముందుకు వచ్చి సాయమ్మకు చికిత్స కోసం ఆర్థికంగా స్పందించవలసిందిగా కోరారు.మా ట్రస్ట్ పేదలకు,అనాథలకు,ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడానికి మా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మణ్,భూమేష్,కుమార్,సురేష్,శరత్ బాబు,ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# లిక్కర్ దెబ్బకు గీత కార్మికులు విలవిల

- వృత్తికి ఆదరణ కరువు
- అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులు

**టీ మీడియా, ఏప్రిల్ 21,పెద్దవూర:**





ఒకప్పుడు కల్లుగీత వృత్తినినమ్ముకొని నాలుగు రాళ్లు సంపాదించుకున్న గీత కార్మికులు గత పదేళ్లుగా పూట గడవని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో మద్యం పుష్కలంగా లభిస్తుండడంతో ఆనారోగ్యాన్నిచ్చే మత్తు పదార్థాలకు ప్రజలు అలవాటు పడి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రకృతి వరప్రసాదమైనకల్లు సేవించేందుకు అనాసక్తి చూపుతున్నాడు. దీంతో వృత్తిని వదులుకోలేక భారపు ఆర్థిక పరిస్థితుల్లో గీత కార్మికులు అర్థాకలితో అలమటిస్తున్నారు. మండలంలో ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు 300 లకు పైగా ఉన్నాయి. వేరే ప్రాంతాల నుంచి వచ్చి సీజన్లో తాటి, ఈత కల్లును తీస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు మరో 50 మందికి పైగా ఉన్నారు. తాటి,ఈత చెట్లు పొలాల గట్ల మీద పెంచే వారి సంఖ్యా తగ్గతుండడం తో రోడ్డున పడ్డాయి.

**2014 కంటే ముందు..**

2014 కంటే ముందు ప్రతి మండలం లో ఒక వైన్ షాప్, నియోజకవర్గం లో ఒకటి బార్ అండ్ రెస్టారెంట్ ఉండేవి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీ ఆర్ ఎస్ మొదటి సారి అధికారం వచ్చాక మండలానికో వైన్ షాపులు వెలిసాయి. మళ్ళీ రెండవ సారి అధికారం లోకి వచ్చాక మళ్ళీ మండలానికి ఒక వైన్ షాప్, నియోజకవర్గం లో రెండు బార్ అండ్ రాస్త్రారెంట్లు వెలిసాయి. మొత్తంగా టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉమ్మడి జిల్లాలో ఏకంగా 300 వైన్ షాపులు పెరిగాయి.150 బర్ అండ్ రెస్టారెంట్లు పెరిగాయి. వాటితో పాటు ఈ పదేళ్ల కాలంలో ఒక్కొక్క గ్రామం లో 10 కంటే ఎక్కువ బెల్టు షాపులు వెలిసాయి. దాంతో కల్లు గీత కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

**మండలం లో**

మండలంలోని సంగారం,కొత్తలూరు, పెద్దపూర, పినపూర, తుంగతుర్తి పోతుకూరు, ఈదులగూడెం, పులిచర్ల, ఊట్లపల్లి, బసిరెడ్డిపల్లి, బోనూతల గ్రామాల్లో గీత కార్మిక కుటుంబాలున్నాయి. తాడి, ఈత చెట్లను నమ్ముకొని కుటుంబాలు ఈ జీవనం సాగిస్తున్నాయి. ఒకప్పుడు కనుచూపు మేరలో ఈతవనాలు కన్పించేవి. కానీ నేడు ఆ పరిస్థితి కన్పించడం లేదు కల్లుకు ఆదరణ తగ్గడంతో తాటి, ఈత వనాలు సైతం దశాబ్దాలకాలంగా ఉన్న తాటి, ఈత చెట్లు తొలగిస్తున్నారు. భూముల్లో అడ్డంగా ఉంటున్నాయని, వాటి నీడ పంట పాలాలపైకి వస్తుందని, దీంతో పంటలు సక్రమంగా పండటం లేదనే ఉద్దేశంతో రైతులు గట్లమీద తాటి, ఈత చెట్లుకు తొలగిస్తున్నారు. దీంతో భవిష్యత్లో ప్రకృతి వరప్రసాదమైన కల్లు చెట్టును ఎక్కే క్రమంలో గీత కార్మికులు అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలు గాల్లో కలిసిపోవాల్సిందే.

**కార్మికులు దక్కని ప్రతిఫలం**

ఎంత కష్టాన్ని సైతం లెక్క చేయకుండ తాటిచెట్లను ఎక్కి గీత గీస్తున్న వారికీ ప్రభుత్వ ప్రతిఫలం దక్కడం లేదు. ఈ వృత్తిని చేసేందుకు గీత కార్మికులు చాలా మంది అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో మండలంలో గీత కార్మికుల కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. జీవనం గడవక కూలిపనికి వెళ్తున్నారు. మొదట్నుంచి ఉన్న వృత్తిని కోల్పోయి వేరే పనుల్లో నిమగ్నమౌతున్నారు. దీంతో వారి బతుకులు, వారి కుటుంబాలు వీధిన పడ్డాయి.

గీత కార్మికులకు పన్నుల మోత..అర కొర సంపాదనతో కుటుంబాలు పోషించుకుంటున్న గీత కార్మికులకు పన్నుల మోత తప్పడం లేదు. వారి ప్రాణాలు వారి బతుకులకు భరోసా కల్పించడం లేదు.చెట్టు ఎక్కాలంటే గీత కార్మికులు చెట్టు చెట్టుకు పన్ను కట్టాల్సించే. ఒక్కో చెట్టుకు రూ.50 వరకూ చెట్టును బట్టి పన్ను కట్టాల్సిన పరిస్థితి ఉంది. ప్రతి మూడు నెలలకోసారి పన్నులు చెల్లిస్తున్నారు. అలా చెల్లించిన పన్నుల ఖర్చులు కూడా కల్లు తీయడం వల్ల రావడం లేదని వాపోతున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. గత పదేళ్లుగా ఇబ్బందులు పడ్డ కల్లు గీత కార్మికులు ఈ ప్రభుత్వం లోనైనా వారిని తగిన విదంగా ఆదుకోవాలని కోరుతున్నారు. పలస నారయ్య, సంగారంగీతవృత్తిని నమ్ముకొని 40 ఏండ్లుగా పని చేస్తున్నా గతంలో ఆదాయం బాగా ఉండేది.గత పదేళ్లు గా మద్యం షాపులు, వైన్ షాపులు పెరగడం తో ఇబ్బందులు పడుతున్నాము. అంతే గాక ఇప్పుడు గ్రామ గ్రామాన చెట్లను తీసేస్తున్నారు. దీంతో కల్లు రావడం తగ్గింది. దీనికి తోడు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం లేదు. రోజుకు రూ. 200 నుండి రూ.300 రావడం లేదు.

## కావలిలో వార్డు సచివాలయంలోనే మద్యం నిల్వలు

**టీ మీడియా, ఏప్రిల్ 21,కావలి:**



క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాలు అక్రమాలకు నిలయంగా మారాయి. ఇన్నాళ్లు అధికార వైసిపికు జాగీరుగా ఉన్న ఈ సచివాలయ వ్యవస్థ నేడు ఎన్నికల నియమావళిని సైతం కాలదన్ని మద్యం నిల్వ చేసే స్థావరాలుగా మారుతున్నాయి. ఆదివారం నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ఈ వ్యవహారంపై దుమారం రేగింది. పురపాలక సంఘ పరిధిలోని బుడంగుంట వార్డు సచివాలయంలో 43 మద్యం సీసాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మెంతెం శ్రీనివాసులురెడ్డి పట్టుకున్నారు. అదే ప్రాంగణంలోని మరో గదిలో నిల్వ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కావలి గ్రామీణ సిఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పెట్రోల్ పంపును ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**



మణిగిల సురేష్ ఆహ్వాన మేరకు పెట్రోల్ పంపును ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . ఆదివారం ఖిల్లా గణపురం సోలిపూర్ పరిధిలోని పెట్రోల్ పంపును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, కే బాల్ రెడ్డి,పి యాదయ్య, అజీమ్, పి భూపాల్ రెడ్డి, సయ్యద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## భారాస విస్తృత స్థాయి సమావేశం

**టీ,మీడియా, ఏప్రిల్ 21, ఆత్మకూరు :** మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే భారాస విస్తృత స్థాయి సమావేశానికి పార్లమెంట్ అభ్యర్థి అయిన శ్రీ మన్నె శ్రీనివాస్ రెడ్డి గారు మరియు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారు హాజరుకానున్నట్లు భారాస మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ తెలిపారు,ఈ కార్యక్రమానికి భారాస నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాల్సిందిగా కోరారు.



## కోట మైసమ్మ దర్శించుకున్న జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :** ఖిల్లా ఘణపురం మండలం పర్వతాపూర్ గ్రామం సునీల్ గోవర్ధన్ రెడ్డి ఆహ్వాన మేరకు కోట మైసమ్మ గుడి దగ్గరకు వచ్చి ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, ఎం దేవన్న యాదవ్, కే బాల్ రెడ్డి, వనపర్తి టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్షయ్ సయ్యద్ అహ్మద్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :** మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి బీరప్ప పండుగలకు హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూల మహేష్ ఆహ్వాన మేరకు ఆదివారం ఇంటి దగ్గరికి వెళ్లి తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రప్రణాళిక ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి టీనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :** ఖిల్లా ఘణపురం మండలం గ్రామం దొంతుకుంట తాండ సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్ కుమారుడు వివాహానికి హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సేల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఎం దేవన్న యాదవ్, కే బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యాదయ్య, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల సందడితో మహానంది క్షేత్రం

**టీ మీడియా, ఏప్రిల్ 21, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులతో సందడి నెలకొంది.ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజామున నుండే భక్తులు కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడింది. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.



## వలసదారుల కష్టాలు తీరేది ఎప్పుడు

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :** స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా ఇప్పటికీ గ్రామాల నుండి పట్టణాల వరకు వలస దారులు వలస వెళ్తూనే ఉన్నారు వాళ్లు పడుతున్న బాధలు ప్రభుత్వాలు గుర్తించడం లేదు. వాళ్ల కష్టాలు పట్టించుకునే ప్రభుత్వాలు లేవా ? ఇప్పుడు ఎన్నికలు వచ్చిన గ్రామాలలో నాయకులు వచ్చి డోర్ డోర్ సర్వే చేసి మీరు వలస పోయిన వారిని పిలవండి వాళ్ళని మేము ఆదుకుంటాము వాళ్లకి అనేకమైన హామీలు ఇస్తామని లేనిపోని ఆశలు పెడుతున్నారు. వలస వెళ్లేటప్పుడు గుర్తుకు రాని ప్రజలు ఎన్నికల ముందర నాయకులకు వాళ్లు గుర్తొచ్చారా ? ఈ వలస వెళ్తున్న కులాలు ఏవి అంటే వెనకబడ్డ కులాలు అందులో ఒకటి పూసల కులం అందులో చెంచార జాతులు వీళ్ళు ఎక్కువగా జీవన ఉపాధి కోసం వాళ్ల గ్రామాల విడిచి వలస వెళ్తున్నారు. వలసదారులు తమ కుటుంబాల మనుగడ వంటి సంక్లిష్ట కారణా పట్ల తమ ప్రాంతాలను విడిచి వెళ్ళవలసి వస్తుంది. వలస కార్మికుల శాశ్వత సమస్యలు తినడానికి తగినంత ఆహారం, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత, సరైన వసతి, పిల్లలకు సరైన విద్య లేకపోవుట, తక్కువ జీవన ప్రమాణం తక్కువ వేతనాలు, గుర్తింపు రుజువు లాంటి అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వలస వెళ్లే వారిని ఆదుకోని వాళ్లకి ఉపాధి కల్పించాలని ఇప్పటికైనా ప్రభుత్వాలు సరైన రీతిలో నిర్ణయాలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపించాలి.



## ఘనంగా పెద్దమ్మ బోనాలు

**టీ మీడియా ఏప్రిల్ 21 ఎండపల్లి :** మండల కేంద్రంలో ముదిరాజుల పెద్దమ్మ పట్నాలకు ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభోగంగా డప్పు చప్పుళ్లతో, పంబాల పోతారాజుల ఆట పాటలతో పెద్దమ్మ తల్లికి అభిషేకం చేసి పట్నం వేసి మత్త కొల్పి అమ్మవారి సర్వ్ ఇంటింట వేసి గావుతొ మొక్కులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు రాయిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మా కుల దైవం అయిన పెద్దమ్మ తల్లి పట్నాలకు ఐదు సంవత్సరాలకు ఒక్కసారి ఘనంగా జరుపుకుంటామని అన్నారు.ఈ పట్నాల కార్యక్రమంలో బంధు మిత్రులతో సందడిగా అమ్మవారి మొక్కులు చెల్లించు కుంటామని అన్నారు.



# అక్రమ కేసులు బనాయిస్తున్నారు

- నామ ఘన విజయం కోసం విస్తృత ప్రచారం
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**టి మీడియా, ఏప్రిల్, 21,ఖమ్మం :**




బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనునాయక్ ను కాంగ్రెస్ గుండాలు హత్య చేయడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు,ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ప్రతినిత్యం భౌతికదాడులు జరుగుతున్నాయని,అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడారు.మహానేత కేసీఆర్ నెత్తురు చిందకుండా తెలంగాణ మహోద్యమాన్ని శాంతియుత పద్దతుల్లో నడిపించి రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని వివరించారు.హింసకు,హత్యా రాజకీయాలకు తమ పార్టీ బీఆర్ఎస్, అధినేత కేసీఆర్ పూర్తి వ్యతిరేకమని,ప్రోత్సహించరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.జిల్లా మంత్రిపై దాడికి కుట్ర జరిగిందని అనేది శుద్ధ అబద్ధమని, శాంతియుతంగా ఉండే ఖమ్మంలో ఇటువంటి కుట్రలు,దాడులకు తావు లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది కూడా వట్టి మాటేనని, విచారణ జరిపించి నిజానిజాలను నిగ్గు తేల్చాలన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా పార్లమెంట్ లోపల, బయట ప్రతి నిత్యం పోరాడే బీఆర్ఎస్ బీ టీమ్ కాదని,కాబోదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రైతు నల్ల చట్టాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారాలను కుదించడం,అదానీ అక్రమాలపై జేపీసీకి డిమాండ్ చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్,తమ పార్టీ నేత నామ నాగేశ్వరరావు పోరుసల్పిన విషయాలను ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ ఘన విజయం కోసం కొన్ని రోజులుగా విస్తృత ప్రచారం చేస్తున్నామని,అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు.నామ విజయం అప్పుడే ఖాయమైందని, భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# నీళ్లు రాక ఇబ్బందులు..!

- అధికారుల నిర్లక్ష్యం, ఆరు గ్రామాలకు బంద్
- పంట పొలాల మీదుగా పగిలిన భగీరథ పైపు లైన్లు

**టీ మీడియా, ఏప్రిల్ 21,పెద్దవూర:**



మిషన్ భగీరద అధికారుల అలసత్వం, కాంట్రాకటర్ల నిర్లక్ష్యం, కారణంగా పెద్దవూర మండలం లో మిషన్ భగీరథ పైపు లైన్లు పంట పొలాల నుంచి వేయడం తో అవి తరచూ పగిలి పోతున్నాయి. భూగర్భ జలాలు అడగంటడం తో బోర్లు వట్టిపోతున్నాయు. దాంతో రైతులు తమ పంట పొలాలను కాపాడుకునేందుకు కొత్తగా బోర్లు వేస్తున్నారు. ఈ క్రమంలో పంట పొలాల మీదుగా కొత్తగా బోర్లు వేసి పైపు లైన్లు వేసే క్రమంలో మిషన్ భగీరద పైపులైన్లు పగిలి పోతున్నాయి. ఈ నెల 20 పర్వేదుల నుంచి నాయిన వాణికుంటే గ్రామానికి వేసిన పైపు లైన్లు నాయిన వాణికుంట తండా సమీపంలో పగిలి పోయాయి.తాండకు చెందిన ఓ రైతు తన పంట పొలానికి బోరు వేసి పైపు లైన్ వేసుకుంటున్న క్రమంలో మిషన్ భగీరద పైపు లైన్లు పగిలి పోయాయి. దాంతో మండలం లోని పాత జయరాం తండా, కొత్త జయరాం తండా, పర్వేదుల, నాయినా వాణికుంట కుంట, నాయిన వాని కుంట తాండకు గత మూడు రోజులుగా ఈ ఐదు గ్రామాల్లో నీళ్లు రావడం లేదు. ముఖ్యంగా నాయిన వాని కుంట గ్రామంలో తాగునీటికీ ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోర్ల నుంచి నీళ్లను తెచ్చుకుంటున్నారు. గ్రామం లో గ్రామమ పంచాయతీ బోరు పనిచేయడం లేదు.చేతి పంపులు పనిచేయడం లేదు. అంతే గాక చేతి పంపులు చేయక ముందే చేసినట్లు గ్రామస్తుల నుంచి మరమ్మతులు చేసామని కార్యదర్శి సంతకాలు తీసుకున్నారని,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మరమ్మత్తులు చేశామని చెప్పడం తో సంతకాలు చేశామని గ్రాస్తులు చెపుతున్నారు. చేతి పంపులు, మరమత్తులు చేయక, మిషన్ భగీరద నీళ్లు రాక, గ్రామ పంచాయతీ బోరులో పైపులు వేయక తాగునీటితో పాటు, కనీస అవసరాలకు, కూడా చుక్క నీళ్లు రావడం లేదు కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేవని వాపోతున్నారు. మిషన్ భగీరద పైపు లైన్లు గత ఏడేళ్ల క్రితం కాంట్రాకటర్లు ఆరు అడుగుల లోతులో వేయాసిన పైపు లైన్లు రెండు కిలోమీటర్లు దూరం ఫీటున్నర లోతులో కూడా వేయక పోవడం తో తరచూ ఒక నెల వ్యవది పైపు లైన్లు మూడు, నాలుగు సార్లు పగిలి పోవడం తో తాగునీటికి ఇబ్బంది తప్పడం లేదు.ఈ సమస్యల నెలలో రెండు మూడు సార్లు ఎదో ఒకచోట రైతుల పంట పొలాల వద్ద చోటుచేసుకోవడం తో త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి గాను శాశ్వత పరిష్కరం చూపాలని,పంట పొలాల మీదుగా మిషన్ భగీరథ నీటీ పైపు లైన్లు సంభందిత అధికారులు వేయడం తో తాగునీటికి ఇంత ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో పంచాయతీ బావుల నుండి నీటిని సరఫరా చేస్తున్నారు. అలాంటి అవకాశం లేని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నీటి సమస్యను తీర్చాలని, తరచూ పైపు లైన్లు పగలకుండా తగిన విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## పలు వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు శంకరమ్మ – కురుమయ్య కుమారుడు భాను ప్రకాష్ వివాహానికి, వైనమోని జయమ్మ – రాముడు కుమారుడు చంద్రశేఖర్ వివాహలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, గుమ్మడం హరిబాబు, బున్యదిపురం నరేందర్, మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పాతపల్లి శేఖర్, అక్షయ్ కుమార్ రోహిత్ ఎంట్ల రవీందర్,రాము, గుర్రం గడ్డ రాజిరెడ్డి విజయ్ గౌడు నాగసానిపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎండి ఇమ్రాన్, లక్ష్మణ్ సాగర్ గుమ్మడం భరత్,వెంకటేష్, గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

**పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా**

**ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**టి మీడియా, ఏప్రిల్, 21,కారేపల్లి:**



మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు.ఇప్పుడు కష్టపడి గెలిపించండి...ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు.బూత్ స్థాయిలో రాత్రి%శీ%బవళ్ళు సైనికుల్లా పని చేసే, తనను గెలిపించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి, చైతన్య పర్చాలన్నారు.10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వం లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నామని , కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల్ని అంటిపెట్టుకొని, పని చేయలన్నారు. తెలంగాణ కు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమర్థవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే తెలంగాణా హక్కులు కాపాడబడతాయని చెప్పారు. కాంగ్రెస్ ను తరమికొట్టి, తెలంగాణా ను రక్షించుకోవాలని అన్నారు ఇంటింటికి వెళ్లి నామ విజయానికి కృషి చేయాలని పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు.జెట్పీటీసీ జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు , ఉన్నం వీరేందర్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, నర్సింగ్ శ్రీనివాసరావు, గౌసుద్దీన్, హన్మకొండ రమేష్, దొంతెన రవీందర్, శంకర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్, సరిపూడి గోపి, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఘాట్ రోడ్ లో కొండ చరీయలను ఢీకొన్న ట్రాన్స్పోర్ట్ లారీ

**చికిత్స పొందుతూ కోలుకోలేక డ్రైవర్ మృతి**

**టీ మీడియా, ఏప్రిల్ 21, మహానంది:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు నంద్యాల గిద్దలూరు నల్లమల్ల ఘాట్ రోడ్డు లోని బొగద మలుపు వద్ద ఏలూరు నుంచి కర్నూలుకు వస్తున్న క్రాంతి ట్రాన్స్పోర్ట్ లారీ ప్రమాదవశాత్తు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో కొండ చరీయలను ఢీకొందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఏలూరుకు చెందిన డ్రైవర్ ఎలగాటి పెద్దిరాజు అప్రమత్తమై కిందికి దూకడంతో స్పృహ తప్పి పడిపోయాడని, ఈ విషయం తెలుసుకున్న రోడ్డు భద్రత విభాగం సిబ్బంది అక్కడికి చేరుకొని 108 వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలించాగ, అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడని,ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని, విచారణ చేపట్టారని తెలిపారు.





## నా భర్తను హత్య చేసేందుకు బిజెపి కుట్ర

**టీ మీడియా, ఏప్రిల్ 21, రాంచీ :** ఇన్సులిన్ ఇవ్వకుండా తన భర్తను జైల్లో హత్య చేసేందుకు బిజెపి యత్నిస్తోందని కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ మండిపడ్డారు. బిజెపి నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి ఇండియా కూటమి పోరాడి విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రాంచీలో జరిగిన 'ఉల్గులన్ న్యారు ర్యాలీ' లో ఆమె మాట్లాడారు. నా భర్త అరవింద్ కేజ్రీవాల్ని చంపాలనుకుంటున్నారు. అతని ఆహారంపై నిఘా ఉంచారని, ఇన్సులిన్ అందించడం లేదు. నా భర్త 12 సంవత్సరాలుగా ఇన్సులిన్ తీసుకుంటున్నారు. ఆయనకు రోజుకి 50 యూనిట్ల ఇన్సులిన్ అవసరం" అని అన్నారు. ప్రజలకు సేవచేసిందుకు తన భర్తను జైలుపాలయ్యారని మండిపడ్డారు. నేరం రుజువు కాకుండానే కేజ్రీవాల్, హేమంత్ సోరెన్లను జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియంతృత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తాము విజయం సాధిస్తామని, జైలు గేట్లు పగలగొట్టి కేజ్రీవాల్, హేమంత్ సోరెన్లు బయటకు వస్తారని అన్నారు.రాంచీలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు హేమంత్సోరెన్ భార్య సునీతా సోరెన్, జెఎంఎం శిబు సోరెన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా, ఆర్జెడి నేత తేజస్వీయాదవ్, సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తదితరులు హాజరయ్యారు.